నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT
నిజామాబాద్
బుధవారం 18 అక్టోబర్ 2023
WEDNESDAY, OCTOBER 18, 2023
NIZAMABAD
పేజీలు : 12
PAGES



## తారక మంత్రం

- నేడు కామారెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- ముఖ్య కార్యకర్తలతో అంతర్గత సమావేశం

-వివరాలు 3 లో..

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ నేడు కామారెడ్డికి రానున్నారు. మధ్యాహ్నం నిర్వహించే పార్టీ సమావేశంలో ముఖ్య కార్యకర్తల దిశానిర్దేశం చేస్తారు. కాగా మంగళవారం వేల్పూర్‌కు వెళ్తుండగా మార్గమధ్యంలో సిరికొండ మండలం చీమన్‌పల్లిలో యువజన విభాగం నాయకులతో కాసేపు మాట్లాడారు. -2లో

# ప్రజల మ్యానిఫెస్టో..



-వివరాలు IV లో..

- అన్నివర్గాల సంక్షేమానికి పెద్దపీట
- సీఎం కేసీఆర్‌వి ఆచరణాత్మక హామీలేనని హర్షం

**ఉద్యమ ఆకాంక్షల** నుంచి పురుడుపోసుకున్న భారత రాష్ట్ర సమితి తాజా అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రూపొందించిన మ్యానిఫెస్టో.. ప్రజల మ్యానిఫెస్టోగా సర్వత్రా అభిప్రాయం వ్యక్తమవుతున్నది. గత రెండు ఎన్నికల్లో బంగారు తెలంగాణ రూపకల్పనలో మ్యానిఫెస్టోను రూపొందించి వందశాతం అమలు చేసిన బీఆర్ఎస్ సర్కారు.. మూడోసారి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ మ్యానిఫెస్టోను రూపొందించారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. రాష్ట్ర ప్రగతికి దోహదం చేయడంతోపాటు ప్రజల ఆత్మవిశ్వాసాన్ని చూరగొంటున్న సీఎం కేసీఆర్.. తాజా మ్యానిఫెస్టోతో మరోసారి రైతులు, మహిళలు, నిరుపేదలు, ఆసరా లబ్ధిదారులకు భరోసానిచ్చారు. పంట పెట్టుబడి పెంపు, రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం, పేదలకు ఆరోగ్య, జీవిత బీమా, ఆసరా పింఛన్ల పెంపు, మహిళలకు జీవన భృతి, రూ.400కే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, అసైన్డ్ భూములపై ఆంక్షల ఎత్తివేత తదితర హామీలను సకల జనులు ఆహ్వానిస్తున్నారు. పేద, బడుగు బలహీన వర్గాల్లో ఆత్మస్థైర్యం పెంపొందించేలా మ్యానిఫెస్టో ఉన్నదని పేర్కొంటున్నారు.

–మెండోరా/బోధన్ రూరల్, అక్టోబర్ 17

## రైతుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి



రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ మేనిఫెస్టోను తయారు చేశారు. రైతుబంధు కింద రైతులకు ఎకరానికి సంవత్సరానికి క్రమంగా రూ.16వేలకు పెంచుతామని చెప్పడం సంతోషంగా ఉన్నది. తెల్లరేషన్ కార్డు ఉన్న కుటుంబానికి తెలంగాణ అన్నపూర్ణ పథకం కింద సన్నబియ్యం ఇస్తామని చెప్పడం ఆనందంగా ఉన్నది.

- మోహన్ నాయక్, రైతు, రాజీవ్‌నగర్ తండా

## అభివృద్ధి, సంక్షేమ పథకాలే ఎన్నికల అస్త్రాలు



ఆలూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

- ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టో తెలంగాణ భవితకు సోపానం
- వెల్మల్, ఆలూర్ గ్రామాల్లో 'ప్రజాశీర్వాద యాత్ర'

వివరాలు 8 లో

## నేడు బోధన్‌లో బతుకమ్మ సంబురాలు

- జాగృతి ఆధ్వర్యంలో వేడుకలు
- హాజరుకానున్న వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

వివరాలు 8 లో



**భారత జాగృతి** ఆధ్వర్యంలో బుధవారం బోధన్ పట్టణంలో పెద్ద ఎత్తున బతుకమ్మ సంబురాలు నిర్వహించనున్నారు. ఉదయమే పట్టణానికి చేరుకోనున్న జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సాయంత్రం వరకు వేడుకల్లో పాల్గొంటారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బతుకమ్మ వేడుకల కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్, జాగృతి నాయకులు ఏర్పాట్లను పరిశీలించారు.

–బోధన్, అక్టోబర్ 17